# బిలీవర్స్ ఈస్టర్న్ చర్చ్

మెట్రోపాలిటన్ కార్యాలయము, సినడ్ సెక్రటేరియట్, సెయింట్ థామస్ కమ్యూనిటి, తిరువల్ల, కేరళ, భారతదేశం.

## కాపరి పత్రిక

సెప్టెంబర్ / అక్టోబర్ 2023

ఆర్చ్ బిషప్‌లకు, బిషప్‌లకు, ప్రీస్ట్‌లకు, డీకన్ ఫాదర్‌లకు, ఇవాంజెలిస్ట్‌లకు, ఆర్డర్ ఆఫ్ సిస్టర్స్‌కు మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలీవర్స్ ఈస్టర్న్ చర్చ్ విశ్వాసులందరికి తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామములో శుభములు మరియు వందనములు. ఆమెన్! +

క్రీస్తునందు అత్యంత ప్రియమైనవారలారా,

మనము రూపాంతర కాలములో, మనము మరింతగా దేవుని దైవిక స్వభావములోనికి రూపాంతరము చెందబడాలి అనే మన ఆర్థడాక్స్ క్రైస్తవ జీవితము యొక్క లక్ష్యమును మనకు గుర్తు చేస్తుంది (2 కొరింథి 3:18), మరియు ఆ క్రమములో ఇట్టిది జరుగుటకు, పశ్చాత్తాపము (రిపెంటన్స్) అనునది తప్పనిసరి. ఈ మాసము, వీలైనంతమట్టుకు మరింత జాగ్రత్తగా ఈ పశ్చాత్తాపమును గూర్చిన అంశాలను గూర్చి మనము పరిశోధించుకుందాం.

### 1. పశ్చాత్తాపపడుట అనునది నిరంతరము జరిగించాలి

సంఘములో ప్రసిద్ధి చెందిన ఒక పరిశుద్ధుడు ఇలా అన్నాడు, 'మనము జీవించడానికి కేవలము రెండే మార్గాలు ఉంటాయి; ఒకటి మనము పాపము లేకుండా జీవించాలి, లేదా, పాపము చేసిన యెడల తప్పక పశ్చాత్తాపపడే జీవితము కల్గియుండాలి. ఇదే రక్షణకు మార్గమైయున్నది.'

ఏలయనగా మనలో ఎవరము పాపము చేయకుండా తప్పించుకొనలేము, కావున మనలో ప్రతియొక్కరము తప్పక పశ్చాత్తాపపడడము అనునది నిరంతరము జరిగించాలి. మన పాత మార్గాలను విడిచిపెట్టి, మనము ఎక్కడ ఏ విషయములో మార్పుచెందవలసియున్నదో పరిశుద్ధాత్మ మనకు బయలుపరచు విధముగా క్రీస్తు యొక్క మార్గములను అవలంబించుటను పశ్చాత్తాపము కోరుకుంటుంది. కావుననే ఆదిమ సంఘ పితరులు "ప్రభువైన యేసుక్రీస్తు, దేవుని కుమారుడా, పాపినైన, నన్ను కరుణించుము" అని యేసు ప్రార్థనను పునరావృతం చేసేవారు. ఆ ప్రకారము మనము జరిగించిన యెడల, దేవుడు మనలను కూడా క్షమియించి మనకు ప్రత్యుత్తరమిచ్చును. ఇది ఎలా కార్యము జరిగిస్తుంది అనే దానిని గూర్చి పరిశుద్ధుడైన యోహాను 1 యోహాను 1:9 లో "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును" అని వివరించి చెప్పెను.

### 2. యథార్థతలేని పశ్చాత్తాపమును విడిచిపెట్టాలి

పరిశుద్ధుడైన బాప్తీస్మమిచ్చు యోహాను సమయములో, మతపరమైన యూదులు వారి రక్షణ మరియు నిత్య బద్రత విషయములో వారు అబ్రాహాము వారసులము అను దానిపై ఆధారపడినారు. కావుననే వారు ఎల్లప్పుడు ఎంతమాత్రమును యథార్థతలేని పశ్చాత్తాపమును కల్గినవారై, దాని ఫలితముగా వారి జీవితములో ఎటువంటి మార్పులేనివారుగా ఉండిపోయారు. అట్టి ఇశ్రాయేలీయుల కొరకై పరిశుద్ధుడైన బాప్తీస్మమిచ్చు యోహాను ఓ వర్తమానమును కల్గియున్నాడు, అదేమనగా "అబ్రాహాము మాకు తండ్రి అని మీలో

మీరనుకొన మొదలుపెట్టుకొనవద్దు; దేవుడు ఈ రాళ్లవలన అబ్రాహామునకు పిల్లలను పుట్టింపగలడని మీతో చెప్పుచున్నాను" (పరిశుద్ధ లూకా 3:8). నిరంతరము పశ్చాత్తాపపడుట యొక్క ప్రాముఖ్యతను నిర్లక్ష్యము చేసి, కొన్నిసార్లు మనము సహితము గతకాల ఆత్మీయ అనుభవమును సాకుగా ఉపయోగిస్తుంటాము, తద్వారా అందత్వము కమ్ముకుపోయి క్రీస్తునకు సంబంధించని ప్రవర్తన మనలో ప్రత్యక్షపరచబడుతుంది.

ఫలితముగా, మన జీవితములోని అనేకమైన విషయాలలో మనము ఆత్మీయముగా అభివృద్ధి పొందుటలో విఫలము చెందుతాము; మనకొరకైన దేవుని ప్రణాళికలు నెరవేర్చబడవు; దేవుడు మనకు అనుగ్రహించదలసిన అనేక బహుమానములను మనము పొందలేకపోతాము; మరియు మనము ప్రభువైన యేసుక్రీస్తునకు ప్రాతినిధ్యము వహించవలసిన విధానములో ప్రాతినిధ్యము వహించలేక ఓడిపోతాము.

### 3. నిజమైన పశ్చాత్తాపము: అది "ప్రాచీన మార్గములను" క్రీస్తు యొక్క జీవముతో భర్తీచేయును

ప్రాచీన మార్గములు అనగా కొండెము, అసూయ, సోమరితనం, ఫిర్యాదు చేయడం, ఇతరులను విమర్శించడము, అవినీతి, అవిధేయత, అనైతికత, క్షమియించకపోవడము, స్వార్థము, లోబడకుండుట, తిరుగుబాటు, దురాశ, వెన్నుపోటు, లేదా కపటత్వము అనునవేనా? బహుశా మీ "ప్రాచీన మార్గములు" ఈ జాబితాలో లేకపోయియుండవచ్చు, అయిననూ అవి ఏవో మీకు తెలిసేయుంటాయి.

నీవు నిజముగా పశ్చాత్తాపము పొందుటకు ఒక నిర్ణయమును తీసుకుని, క్రీస్తునకు సంబంధించని మార్గములను తొలగించుకొనుము, మరియు అపొస్తలుడైన పరిశుద్ధ పౌలు వ్రాసినట్లుగా ప్రభువైన యేసుక్రీస్తులోని జీవమును ధరించుకొనుము: ఏలయనగా, "రాత్రి చాల గడచి పగలు సమీపముగా ఉన్నది గనుక మనము అంధకార క్రియలను విసర్జించి, తేజస్సంబంధమైన యుద్ధోపకరణములు ధరించు కొందము. మెట్టుకు ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనినవారై, శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరము విషయమై ఆలోచన చేసికొనకుడి; కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశవలన చెడిపోవు మీ ప్రాచీనస్వభావమును వదలుకొని నీతియు యథార్థమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీనస్వభావమును ధరించుకొనవలెను" (రోమీయులకు 13:12, 14; ఎఫెసీయులకు 4:22, 24).

కాగా క్రీస్తునందు నాకు ప్రియమైన పిల్లలారా, రక్షణ అనునది అనుదినము కల్గియుండవలసినది అని ఎన్నటికిని మరువక, "భయముతోను వణకుతోను మీ సొంతరక్షణను కొనసాగించుకొనుటకు" (ఫిలిప్పీయులకు 2:12) ప్రతి విధముగా మనము ప్రయాసపడువారముగా ఉండవలెను.

ఇంకనూ భారతదేశములోని మణిపూర్ రాష్ట్రములో ఉన్న మన సహోదర-సహోదరీల బద్రత కొరకు మరియు తిరిగి సమాధానము పొందుకొనుటకొరకు మనము ప్రార్థించుదము.

సర్వశక్తుడైన దేవునియొక్క కృపా మరియు సమాధానము నిత్యము మీకు తోడైయుండునుగాకా.

పరిశుద్ధ సంఘ పరిచర్యలో,
క్రీస్తునందు మీ ఆత్మీయ తండ్రి,

**తేది:** 18 ఆగష్టు 2023
**స్థలము :** హోలి సినడ్

అథనాసియస్ యోహాన్ I మెట్రొపాలిటన్

---

**గమనిక:** దయచేసి స్థానిక సంఘాలలోని విశ్వాస సమూహము యొక్క ఉత్తేజనము కొరకు తప్పక చదివి వినిపించగలరు.